క్లుప్తంగా

ఆర్యవర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచిత శిక్షణ

చంద్రగిరి: గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు యూనియన్ బ్యాంకు గ్రామీణ ఉపాధి సంస్థ డైరెక్టర్ సురేష్‌బాబు తెలిపారు. ఈ నెల 9 తేదీ నుంచి 30 రోజుల పాటు ఉచితంగా మహిళలకు ఆర్యవర్క్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగి తిరుపతి, చిత్తూరు జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెంది 19 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం 10వ తరగతి చదువుకున్న మహిళలు అర్హులన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, రాను-పోను ఒక్కసారి బస్సు చార్జీలు ఇవ్వడంతో పాటు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, 4 పాసుపోర్టు సైజు ఫొటోలతో నేరుగా సంస్థ వద్దకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక్కో బ్యాచ్‌కు 25 నుంచి 30 మందిని మాత్రమే చేర్చుకుంటామన్నారు. వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ, ద్వారకా నగర్, కొత్తపేట, చంద్రగిరి. ఫోన్ నం.79896 80587, 94949 51289, 6301717672లో సంప్రదించాలని కోరారు.

గడప గడపకు పోటెత్తిన జనం


మోహిత్‌రెడ్డికి మహిళల ఆత్మీయ సత్కారం


వైఎస్సార్‌సీపీలో చేరిన సూరినేనిపల్లి గ్రామస్తులు

- ప్రతీ గడపలో వెల్లువెత్తిన అభిమానం
- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి నీరాజనాలు

పాకాల: మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీలో నిర్వహించిన గడప గడపకు మహాపాదయాత్రకు జనం పోటెత్తారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి, సూరినేనివారిపల్లి, అగ్రహారం, అగ్రహారం హరిజనవాడ, నన్నూరివారిపల్లి గ్రామాల్లో గడప గడపకు మహాపాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ గడపలో సంక్షేమ పథకాలను తుడా ఛైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి వివరించారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకు తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పరపల్లె పంచాయతీ ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరవతో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ, సూరినేనివారిపల్లెకు చెందిన సుబ్రమణ్యం యాదవ్, శ్రీరాములయాదవ్, వెంకటసిద్దులు యాదవ్, కాంతమ్మ, చెంగల్రాయులు, మునస్వామి, తులసమ్మ, శంకరమ్మ, రేవతి, లక్ష్మి, వెంకటయ్య, బావన, టీ.రేవతి, రెడ్డెప్ప, సుబ్బయ్య తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కండువాలు కప్పి గ్రామస్తులను ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పార్టీ విధివిధానాలు నచ్చి, ఎమ్మెల్యే, తుడా ఛైర్మన్ ప్రజలతో మమేకమై చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌరీశంకర్ రాజు, ఎంపీటీసీ సభ్యులు సురేష్, భాస్కర్ నాయుడు, సుబ్రమణ్యంరెడ్డి, బాబురెడ్డి, మునిరత్నంరెడ్డి, నాగూర్, రఘుపతి, లోకనాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివకుమార్, కపిలేశ్వర్‌రెడ్డి, వెంకటేశులు, వనజకుమారి, సుధాకర్, శేషాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ స్వాగతం

తమ పల్లె ముంగిటకు వచ్చిన మోహిత్‌రెడ్డికి స్థానిక నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. బాణసంచా పేల్చి.. మేళతాళాలతో ఆహ్వానించారు. గజమాలలు వేసి, శాలువాలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పంచాయతీలో రూ.10.25 కోట్లతో కొత్త ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాల్వల నిర్మాణం, జగనన్న లేవుట్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేస్తున్నాని, తనని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

నాణ్యతలో మేటి భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్



భవన నిర్మాణ కార్మికులకు బహుమతులను అందజేస్తున్న భారతి సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు, డీలర్

నాయుడుపేట టౌన్ : భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ వినియోగదారుల నమ్మకానికి, నాణ్యతకు మరోపేరని ఆ సంస్థ తిరుపతి బ్రాంచి మేనేజర్ ఏ.వి జయవర్ధన్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి జేఎస్. మల్లికార్జునరెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు సమీపంలో శైలేష్ ట్రేడర్స్ వద్ద ట్రేడర్స్ అధినేత కామిరెడ్డి అమరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గురువారం డివిజన్ పరిధిలోని తాపీమేస్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్మన్ టెక్నాలజీ, రోబోటెక్ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంటు ఉత్పత్తి చేస్తున్నట్టు తెలిపారు. ట్యాంపర్ ప్రూఫ్ బస్తాలతో మార్కెట్‌లోకి రావడంతో తూకం తగ్గే ఆస్కారం ఉండదన్నారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలోనే సెట్టింగ్ పూర్తివుతుందని తెలిపారు. సిమెంటు రంగంలో భారతి సిమెంటు అగ్రగామిగా నిలిచిందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ సీ.ఛాయపతి, కిరణ్‌కుమార్, టెక్నికల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉదయ్‌కుమార్, యుగంధర్ సదస్సుకు హాజరైన మేస్త్రీలకు భారతి సిమెంటు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు, విశిష్టత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంటు తయారవుతున్న విధానం, భవన నిర్మాణ కార్మికులు పాటించాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై క్షుణంగా వివరించారు. భారతి సిమెంటు ప్రతిచోటా లభించే విధంగా డీలర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం 200 మందికి పైగా మేస్త్రీలకు రూ.లక్ష ఉచిత ప్రమాద బీమా పత్రాలతో పాటు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు గందవళ్లి సిద్ధయ్య, కొండయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌స్క్రిప్ట్‌లోని జ్ఞానాన్ని నేటి తరానికి అందించాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

తిరుపతి సిటీ : మహర్షులు పొందుపరిచిన మ్యాన్ స్క్రిప్ట్‌లపై క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి అందులోని జ్ఞానాన్ని నేటి తరానికి అందించాల్సిన అవసరముందని బెంగళూరుకు చెందిన ఆర్‌వీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సంస్కృత లిటరేచర్ సంస్థ పూర్వ డైరెక్టర్ ఎస్.రంగనాథన్ పిలుపునిచ్చారు. స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గురువారం స్టడీ ఆఫ్ మ్యాన్‌స్క్రిప్ట్ అండ్ రీసెర్చ్‌పై మూడు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాచీన మాతృకా గ్రంథాల్లో గొప్ప విషయాలు ఉన్నాయని, వాటిపై శోధనలు చేసి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. వీసీ జీఎస్‌ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ మాతృకా గ్రంథాలు భారతీయ విజ్ఞానానికి ప్రతీకలన్నారు. నేషనల్ మ్యాన్‌స్క్రిప్ట్ మిషన్ ద్వారా అనేక మాతృకా గ్రంథాలను డిజిటలైజేషన్ చేసినట్టు చెప్పారు. విద్యార్థులు, పరిశోధకులు ఈ మాతృకా గ్రంథాలపై ఎలా శోధనలు చేయాలని, లిపి ఏ విధంగా అర్థం చేసుకోవాలనే అంశాలపై ఈ మూడు రోజుల సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో అడమిక్ డీన్ టీపీ రాఘవాచార్యులు, లలితారాణి, సూర్యనారాయణ, శివరామభట్, రాజేష్‌మీనా, సోమనాథ్ దాస్ పాల్గొన్నారు.

పక్కాగా ఓటరు జాబితా


మాట్లాడుతున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గ ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశించారు. ఆమె గురువారం రెవెన్యూ అధికారులు, బీఎల్వోలతో సమీక్షించారు. ఆమె మాటాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు తప్పులులేని ఓటరు జాబితా తయారుచేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన ప్రకటించనున్న ముసాయిదా ఓటరు జాబితా సమయానికి క్లైములు సిద్ధంగా వుంచుకోవాలని సూచించారు. డూప్లికేట్ ఓటర్లకు సంబంధించిన ఫారం ఏ విచారణలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వివరాలు సేకరించాలన్నారు. ఫారం బీ నోటీసులు జారీ చేసిన వారి విషయంలో మరొక్కసారి ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టాలన్నారు. ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఓటర్లను తొలగించవద్దన్నారు. తిరుపతి అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి పాల్గొన్నారు.

తిరుపతిలో రైల్వే అభివృద్ధికి చర్యలు తీసుకోండి


మాట్లాడుతున్న పీసీ.రాయులు

తిరుపతి కల్చరల్: తిరుపతి రైల్వే అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు డాక్టర్ పీసీ.రాయులు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే హౌస్‌లో గురువారం జోనల్ రైల్వేస్ యూజర్స్ కన్సూ‌ల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 25 మంది సభ్యులు, ఎంపీలు హాజరై రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు డాక్టర్ పీసీ.రాయులు మాట్లాడుతూ తిరుచానూరు రైల్వేస్టేషన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే ఈ స్టేషన్‌కు తిరుచానూరు బదులుగా తిరుపతి ఈస్ట్‌గా పేరు మార్చాలని సూచించారు. తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. చంద్రగిరి రైల్వే స్టేషన్‌ను శ్రీనివాస మంగాపురం పేరుతో వాడుకలోకి తీసుకురావాలని కోరారు. తిరుపతి నుంచి తిరువణ్ణామలైకి ఒక మోనో రైల్ నడపాలన్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతి నుంచి వందేభారత్ రైలును బెంగళూరు, మైసూరుకు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పద్మనాభరెడ్డికి కన్నీటి వీడ్కోలు

వాకాడు: వాకాడుకు చెందిన వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడు, గాంధేయవాది నేదురుమల్లి పద్మనాభరెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు. వాకాడులోని తన స్వగృహం నుంచి స్వర్ణముఖి స్వర్గధామం వరకు సాగిన అంతిమ యాత్రలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఎన్‌బీకేఆర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పద్మనాభరెడ్డి కుటుంబ సభ్యులతోపాటు తనయుడు, మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డిని పలువురు నేతలు పరామర్శించారు. ఇందులో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయ రెడ్డి, కొడవలూరు దామోదర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఆనం విజయకుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, కొండారెడ్డి నందగోపాల్‌రెడ్డి, పాపారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి, పెళ్లూరు కోటిరెడ్డి, దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి, గునపాటి పాశెం మధురెడ్డి, చంద్రభూషణ్‌రెడ్డి, పీ.సుబ్రమణ్యంరెడ్డి ఉన్నారు.

పరామర్శ : నేదురుమల్లి పద్మనాభరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. పద్మనాభరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు.

శ్రీవారిని దర్శించుకున్న సినీ నటుడు


కిరణ్ అబ్బవరం

తిరుమల: శ్రీవారిని గురువారం సినీ నటుడు కిరణ్ అబ్బవరం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

ఇష్టానుసారంగా మందులు విక్రయిస్తే చర్యలు


ఔషధ నియంత్రణ కార్యాలయం (ఇన్‌సెట్) అడిషనల్ డైరెక్టర్ హరిప్రసాద్

తిరుపతి తుడా: 'వైద్యుల సిఫార్సులు (ప్రిస్కిప్షన్) లేకుండా మందులు విక్రయించడం చట్టరీత్యా నేరం, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మందుల దుకాణదారులు అలా విక్రయిస్తున్నట్టు ఫిర్యాదులువస్తే శాఖపరమైన చర్యలు తప్పవు' అని ఔషధ నియంత్రణ పరిపాలన అడిషనల్ డైరెక్టర్ హరిప్రసాద్ హెచ్చరించారు. మందుల దుకాణాలు, వాటి నిబంధనలు, క్రయవిక్రయాలపై ఆయన గురువారం 'సాక్షి'తో మాట్లాడారు. మందుల విక్రయం, కొనుగోలుకు వైద్యుల సిఫార్సులు తప్పనిసరి అన్నారు. మెడికల్ షాపులు నిర్వహించే వారు తప్పనిసరిగా ఫార్మాసిస్ట్ ఉండి తీరాల్సిందేనన్నారు. మత్తు కలిగించే మందులను విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బిల్లు తీసుకోండి

మందులు కొనుగోలు చేసిన తర్వాత ఆ దుకాణం నుంచి కచ్చితంగా వాటికి సంబంధించిన బిల్లును తీసుకోవావాలన్నారు. ఎవరైనా బిల్లు ఇవ్వని పక్షంలో ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు.


వాటిని విక్రయించొద్దు

ఎన్‌ఆర్‌ఎక్స్, మత్తును కలిగించే మందులను విక్రయించకూడన్నారు. వైద్యుల ప్రిస్కిప్షన్ తీసుకొస్తే అందులో సిఫార్సు చేసిన సంఖ్య మేరకే మందులను ఇవ్వాలి. చట్టవ్యతిరేకంగా మత్తు కలిగించే మందులను విక్రయిస్తున్న తిరుచానూరు సమీపంలోని ఎస్‌ఎస్ మెడికల్స్, వెంకటేశ్వరథియేటర్ రోడ్డులోని గజానన మెడికల్స్, అలానే హరిత అన్‌లైసెన్స్‌డ్ మెడికల్స్‌పై కేసు నమోదులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు.

నిరంతర పర్యవేక్షణ

మెడికల్ దుకాణాలు ఔషధ నియంత్రణ చట్టాలకు లోబడే నిర్వహణ ఉండాలి. ప్రతి మెడికల్ షాపులో కచ్చితంగా ఫార్మాసిస్ట్ ఉండి తీరాల్సిందే. ఫార్మాసిస్ట్ లేకుండా ఎవరైనా మెడికల్‌షాపులు నిర్వహిస్తుంటే సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రతి కుటుంబానికీ సంపూర్ణ వైద్యం


చంద్రగిరిలో ప్రత్యేక అధికారి శ్యామలరావు, పక్కన కలెక్టర్ వెంకటరమణా రెడ్డి


పాకాల మండలం గాదంకిలో రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

చంద్రగిరి, పాకాల: ప్రతి కుటుంబానికీ ఉచితంగా సంపూర్ణ వైద్యం అందించాలన్నదే రాష్ట్రప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు తెలిపారు. గురువారం మండలంలోని గాదంకి, చంద్రగిరి మండలంలోని ఎం.కొంగరవారిపల్లిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 24 వేల మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కంటివెలుగు కార్యక్రమం కింద 1,240 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. అలాగే 570 మందిని ఆరోగ్యశ్రీ సేవలకు రెఫర్ చేసినట్టు వెల్లడించారు. గాదంకి సచివాలయ పరిధిలో 828 కుటుంబాలకు గాను 810 కుటుంబాలకు వైద్యసేవల టోకెన్లు మంజూరు చేసినట్టు తెలిపారు. గ్రామంలోని నాగరాజమ్మ, రేవతి, నాగరత్నమ్మ, శ్రీహరి, సుశీలమ్మ ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్యసురక్ష పై అవగాహన, వైద్యపరీక్షల నిర్వహణ తదితరాలపై ఆరాతీశారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, డీఎల్‌పీఓలు సుశీలాదేవి, ఆదిశేషారెడ్డి, డీఎంహెచ్‌ఓ శ్రీహరి, సర్పంచ్ సీతమ్మ, పాకాల, చంద్రగిరి ఎంపీడీఓలు ప్రభాకరరావు, రమేష్ బాబు, తహసీల్దార్ శిరీషా పాల్గొన్నారు.

తిరుపతిలో తనిఖీ

తిరుపతి తుడా: తిరుపతిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ వెంకటరమణారెడ్డితో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్యామలరావు తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెడికల్ క్యాంపులో ఉన్న వైద్యులు, మందుల వివరాలను అడిగితెలుసుకున్నారు. డీఎంహెచ్‌ఓ శ్రీహరి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, కార్పొరేటర్ అమరనాథ్‌రెడ్డి, డీఈ సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమం వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ..


చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

రామచంద్రాపురం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి గురువారం కుప్పంబాదూరు, కుప్పంబాదూరు హరిజనవాడ, ఎస్టీకాలనీ, ఒడ్డుకాల్వలో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఆయన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కుప్పంబాదూరు పంచాయతీలో సుమారు రూ.5.73 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతి నాయుడు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, రమేష్‌రెడ్డి, కుప్పంబాదూరు పీహెచ్‌సీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

రామచంద్రాపురం: ప్రతి ఇంటా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అందరినీ ఆరోగ్యవంతులుగా చేయడమే జగనన్న లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మిట్టకండ్రిగలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కె.బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు

తిరుపతి మంగళం: తిరుపతి నగరంలో ప్రస్తుతం చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణాలతో మరో 20 ఏళ్ల పాటు ప్రజలకు ఇబ్బంది ఉండదని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ తెలిపారు. ఆయన గురువారం 13వ డివిజన్‌లోని ఎస్‌జీఎస్ కళాశాల వద్ద చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కె.బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

పాకాల : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి రక్ష అని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం గాదంకి జెడ్పీ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రెండు నెలల క్రితమే మెడికల్ క్యాంపులు నిర్వహించి సుమారు 43 రకాల వైద్య పరీక్షలు చేయించారని గుర్తు చేశారు. ఈ స్ఫూర్తితో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతమ్మ, ఎంపీటీసీ శ్యామల, గిరిధర్, రెడ్డెప్ప రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రుకేష్‌రెడ్డి, గురుమూర్తి, బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మోహిత్‌రెడ్డి

ఘనంగా నామట్టి–నాదేశం

పాకాల : స్థానిక ఎమ్మార్సీలో గురువారం నామట్టి–నాదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో బాబ్జీ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల నంచి విభిన్న రకాల మట్టితో అమృత కలశం ఏర్పాటు చేశామని తెలిపారు. మన దేశం విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, అన్ని రకాల పంటలు పండిస్తూ అన్నపూర్ణగా పేరు పొందిందన్నారు. ఎన్ని మతాలు, ఎన్ని జాతుల ప్రజలు ఉన్నప్పటికీ కలిసి మెలిసి ఉన్నామని తెలిపారు. ఎంఈవో-2 లింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తి కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అమృత కలశాన్ని జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు.

గ్యాస్ గోదాముల మూసివేత

తిరుమల: తిరుమలలోని బాలాజీనగర్ సమీపంలోని రింగ్ రోడ్డులో ఉన్న హెచ్‌పీ, ఇండేన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల గోదాములను గురువారం టీటీడీ రెవెన్యూ అధికారులు మూసివేశారు. ఇందులో ఓ గ్యాస్ ఏజెన్సీ టీటీడీకి దాదాపు రూ.50 లక్షలకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. అంతే గాక తిరుమల భద్రత దృష్ట్యా గ్యాస్ ఏజెన్సీ గోదాములను తిరుమలలో ఉండరాదని టీటీడీ బోర్డు తీర్మానం చేసింది.

విజేతలకు ఘన సన్మానం



తిరుపతి సిటీ : ఇటీవల న్యూ ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది ఎన్‌సీసీ క్యాడెట్లను గురువారం మేయర్ శిరీష ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు చెందిన సుమారు 91 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ పోటీల్లో పాల్గొనగా సుమారు 69 పతకాలు సాధించారు. వారిలో తిరుపతికి చెందిన 17 మంది 2 స్వర్ణాలు, 4 రజితం, 7 కాంస్య పతకాలు సాధించారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



తిరుపతి కల్చరల్: ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ రాయలసీమ జోన్ కమిటీ చైర్మన్‌గా కేవీ.చౌదరి, వైస్ చైర్మన్‌గా కె.రఘురామిరెడ్డి, సభ్యులు గురువారం మంగళం రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరావు, మాజీ అధ్యక్షుడు కృష్ణప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యాపారులు, సంఘాల సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి రాజశేఖర్, రాయలసీమ ఉపాధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, డైరెక్టర్ రజితరెడ్డి, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ.రత్నం పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఈఓ

తిరుమల : తిరుమల అన్నమయ్యభవన్‌లో శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ ఈఓ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం కానున్న ఈ కార్యక్రమం ద్వారా శ్రీవారి భక్తులు తమ సందేహాలు, సూచనలను టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డికి నేరుగా తెలియజేయవచ్చని పేర్కొంది. ఇందుకోసం భక్తులకు 0877- 2263261 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించింది.

ఉద్యోగ విరమణను 62 ఏళ్లకు పెంచాలని వినతి

తిరుపతి సిటీ : యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని వైఎస్సార్ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ కె.మురళీరెడ్డి, మహిళా వర్సిటీ నాన్‌టీచింగ్ అసోసియేషన్ నాయకుడు ఎల్.సుబ్రమణ్యం కోరారు. వారు గురువారం ఏపీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ హేమచంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. చైర్మన్ స్పందిస్తూ ఫైల్ సీఎం పేషీలో ఉందని, వారంలోపు శుభవార్త వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కొబ్బరి తోటల పరిశీలన

పాకాల : కొబ్బరి మొక్కల్లో కనిపించే కొమ్ముముక్కు పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఉద్యా నవన శాఖ అధికారిణి శైలజ తెలిపారు. ఆమె గురువారం గోర్పాడు లో రైతు ఎస్.రామయ్య పొలంలో ఉన్న కొబ్బరి తోటను పరిశీలించారు.

డాక్టర్ భాస్కర్‌రావుకు అమెరికా ఆహ్వానం



తిరుపతి కల్చరల్: తిరుపతికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్, సుమన అనొరెక్టల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మార్త భాస్కర్‌రావుకు ఈ నెల 7, 8వ తేదీల్లో డల్లాస్, టెక్సాస్ అమెరికాలో జరిగే తపస్ వేదమేళా-2023 అంతర్జాతీయ సదస్సుకు కీనోట్-స్పీకర్‌గా ఆహ్వానం లభించింది. ఈ మేరకు తపస్ -అమెరికా అధ్యక్షురాలు వైద్య ధనదకులకర్ణి ఒక ప్రకటనలో ఆహ్వానం పలికారు. ఇందులో ఆయన ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో ఆయుర్వేదం విశిష్టత-దీర్ఘకాలిక వ్యాధులు, దాని ఆవశ్యకత అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఆయన రాసిన క్షారసూత్ర, జలగల-ఆయుర్వేద వైద్యంలో, అంగ్లంలో మొలల వ్యాధిపై పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందాయి. అంతేకాక ఆయుర్వేద వైద్య విద్యార్థులకు రెఫరల్ పుస్తకాలు ప్రాచుర్యం పొందాయి. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ శాఖ నిర్వహించే గురుశిష్య పరంపరలో గురువుగా ఉంటూ ప్రతి ఏటా ముగ్గురు వైద్య విద్యార్థులకు ఫెలోషిప్ ఇచ్చే అర్హత పొందారు.

ఇద్దరికి డాక్టరేట్

తిరుపతి సిటీ : ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేస్తున్న దేపూరు శ్రీహరికి డాక్టరేట్ అందజేసినట్టు వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సివిల్ ఇంజినీరింగ్‌లో ఆచార్య ఐవీ రమణారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌ఫ్లుయెన్స్ ఆఫ్ కెమికల్ అండ్ బయోలాజికల్ సబ్ స్టాన్సెస్ ఇన్ వాటర్ ఆన్ ప్రాపర్టీస్ ఆఫ్ నాచురల్ అడ్మిక్చర్ సిమెంట్ అనే అంశంపై పరిశోధన చేశారని పేర్కొన్నారు.

అదేవిధంగా ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగానికి చెందిన వి.నరేంద్ర కుమార్ పడవలకు డాక్టరేట్ డిగ్రీ అందజేసినట్టు వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్ తెలిపారు. ఆయన ఆచార్య సీహెచ్ చెంగయ్య పర్యవేక్షణలో ఇన్‌వెస్టిగేషన్ ఆన్ రిడక్షన్ ఆఫ్ జనరేషన్ కాస్ట్ బై ఇంప్రూవింగ్ బ్రాయిలర్ ఎఫి సియన్సీ ఆఫ్ మల్టీ కెపాసిటీ థర్మల్ పవర్ స్టేషన్స్ యూజింగ్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధన చేశారు.

అమ్మవారి సేవలో పుదుచ్చేరి మంత్రి



తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని గురువారం పుదుచ్చేరి రవాణా శాఖ మంత్రి చంద్ర ప్రియాంక దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ సూపరింటెండెంట్ మధు, ఏవీఎస్వో శైలేంద్ర బాబు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శెట్టిపల్లి ప్లాట్లు కేటాయించాలని వినతి

తిరుపతి కల్చరల్: శెట్టిపల్లిలో భూమి కొనుగోలు చేసిన వారికి ప్లాట్లు కేటాయించాలని సీపీఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం కోరారు. ఆయన గురువారం యశోదనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వం శెట్టిపల్లిలో ల్యాండ్ పూలింగ్ కింద ప్లాట్ కొనుగోలుదారులు, రైతుల నుంచి భూమి తీసుకుందన్నారు. ప్లాటు కొనగోలుదారులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారం చేస్తున్నారని తెలిపారు. ప్లాట్ కొనుగోలుదారులు, రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఎన్నికలు వస్తుండడంతో త్వరితగతిన భూ సమస్యను పరిష్కరించి ప్లాటుదారులకి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల ఆందోళన

తిరుపతి తుడా: ఎస్వీ మెడికల్ కళాశాల, రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టు సంస్థ ఏ-వన్ సర్వీసెస్ తీరును నిరసిస్తూ ఏఐటీయూసీ నేతలు గురువారం ఆందోళన చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖరన్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ప్రతి నెలా రూ.16 వేలు చెల్లించేలా కాంట్రాక్టు సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. 150 మందికి కార్మికులకు రూ.11,900 మాత్రమే ఇస్తూ మిగిలిన సొమ్మును దోచుకుతుంటున్నారని ఆరోపించారు. మేరకు 204 మంది కార్మికులతో పని చేయించాలన్నారు. అక్రమ బదిలీలపై జరిపిన చర్చలు ఫలించడంతో ఆందోళనను విరమించారు.

10 నుంచి వేమన పద్య పఠన పోటీలు

తిరుపతి కల్చరల్ : వేమన పద్యానికి పట్టాభిషేకం పేరిట ఈనెల 10వ తేదీ నుంచి వేమన పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధి మల్లారపు నాగార్జున తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. మూడు విభాగాలు ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. 1 నుంచి 3వ తరగతి విద్యార్థులకు వేమన పద్య పఠనం మాత్రమే ఉంటుందని, 4,5,6వ తరగతుల వారు పద్యంతోపాటు భావం కూడా చెప్పాలని తెలిపారు. 7,8,9 తరగతి విద్యార్థులు వేమన పద్య పఠనం, భావం చెప్పటంతో పాటు రాయాల్సి ఉంటుందని వివరించారు. విజేతలకు తిరుపతిలో ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 10న రేణిగుంట జెడ్పీ హైస్కూల్, 11న పచ్చికాపల్లంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, 12న పుత్తూరు ఎస్ఆర్ఎస్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని ఎంజీఎం ఉన్నత పాఠశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు.

సెంట్రల్ బస్టాండ్‌లో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు

తిరుపతి అర్బన్ : తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లోని శ్రీనివాస బస్టాండ్‌లో గురువారం కొత్తగా రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు, కంట్రోలర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



